నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శుక్రవారం, 1 డిసెంబర్, 2023
FRIDAY, DECEMBER 1, 2023 | RANGAREDDY | పేజీలు : 8 PAGES




సెల్ఫీ దిగుతున్న ఓటర్లు



ఓటేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు



ఓటేసి సిరా గుర్తును చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు సబితారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలె యాదయ్య, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్

# భవితవ్యం.. నిక్షిప్తం..

**జిల్లాలోని** అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎప్పటిలాగే పట్టణాల్లోని ఓటర్లు ఓటేసేందుకు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఓటింగ్ మందకొడిగా సాగింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. పలుచోట్ల గంటల తరబడి క్యూలో నిల్చొని ఓటేశారు. హైదరాబాద్‌లో నివాసముంటున్నవారు సొంత గ్రామాల బాట పట్టడంతో ప్రధాన రహదారులన్నీ రద్దీగా దర్శనమిచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు, ఇతర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించారు. రాత్రి వరకు జిల్లాలో మొత్తం 59.96 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా కల్వకుర్తి నియోజకవర్గంలో 83.23 శాతం నమోదుకాగా, అత్యల్పంగా శేరిలింగంపల్లిలో 48.85 శాతం నమోదైంది.

-రంగారెడ్డి, నవంబర్ 30(నమస్తే తెలంగాణ)

## లోపలి పేజీల్లో..


- పోలింగ్ ప్రశాంతం
- రాత్రి వరకు జిల్లాలో పోలింగ్ శాతం 59.96
- ఓటింగ్ కోసం పోటెత్తిన గ్రామీణులు
- క్యూలో బారులు తీరిన ఓటర్లు
- కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంల తరలింపు
- ఓటు వేసిన అభ్యర్థులు, ప్రముఖులు




షాద్‌నగర్‌లో ఓటేసి సిరా గుర్తును చూపిస్తున్న యువతి



చేవెళ్లలో మొదటిసారి ఓటు వేసిన యువతి..